# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 182 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 10 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల




**21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు**

**మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ**

హైదరాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగ నున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు ..మిగతా 2లో

## నిష్క్రమించిన వ్యాపార దిగ్గజం

### రతన్ టాటా కన్నుమూత



ముంబై, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): వ్యాపార దిగ్గజం టాటా సన్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. గత కొన్ని రోజులు ముంబయిలోని ఓ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత కొన్నిరోజులుగా ముంబయిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రతన్ టాటా మరణించిన విషయాన్ని హర్ష గొయెంకా ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించారు. వ్యాపార సామ్రాజ్యంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు రతన్ టాటా. కేవలం వ్యాపారంలోనే కాకుండా దాతృత్వంలో కూడా తనకు ఎవరు సాటిలేరని నిరూపించుకున్నారు రతన్ టాటా. రతన్ టాటా ఎంతో ఉదారమైన వ్యక్తి. 86ఏళ్ల రతన్ టాటా 28 డిసెంబర్ 1937న జన్మించారు. విదేశాల్లో చదువు పూర్తయిన తర్వాత రతన్ టాటా మొదట టాటా గ్రూప్ కంపెనీ టాటా ఇండస్ట్రీస్‌లో అసిస్టెంట్‌గా చేరారు. ఆ తర్వాత కొన్ని నెలలపాటు జంషెడ్‌పూర్‌లోని టాటా ప్లాంట్‌లో శిక్షణ తీసుకున్నారు.. శిక్షణ పూర్తయిన తర్వాత, రతన్ టాటా తన బాధ్యతలను నిర్వహించడం ప్రారంభించాడు. మొదట టాటా గ్రూప్‌లో అసిస్టెంట్‌గా చేరారు. రతన్ టాటా..1991 మార్చి నుండి డిసెంబర్ 2012 వరకు టాటా సన్స్ చైర్మన్‌గా రతన్ టాటా.. టాటా గ్రూప్‌ను నడిపించారు. 2008లో, రతన్ టాటాను భారత ప్రభుత్వం దేశం రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌తో సత్కరించింది.

## సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

**వారిని తీర్చి దిద్దే బాధ్యత**
**టీచర్లుగా మీపైనే ఉంది**
**సమాజంలో బడులే**
**కీలక భూమిక పోషించాలి**
**కొలువు దయ్యాన్ని**
**నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే**
**ప్రభుత్వ పాఠశాలల**
**పనితీరు మెరుగు పర్చేలా చర్యలు**
**డిఎస్సీ నియాక పత్రాల**
**అందచేతలో సిఎం రేవంత్**




హైదరాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను ..మిగతా 2లో

## దసరా బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు

### వెల్లడించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



హైదరాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): పండుగ వేళ ప్రయాణికులకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం షాకింగ్ న్యూస్ చెప్పింది. దసరా వేళ స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైంది. దసరా రద్దీ దృష్ట్యా స్పెషల్ బస్సులు నడుపుతున్నామని ప్రకటించిన ఆర్టీసీ.. ఆ బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు ఉంటాయని స్పష్టం చేసింది. దసరా రద్దీ నేపథ్యంలో ప్రత్యేకంగా 6,300 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ ఎంపీ సజ్జనార్ ప్రకటించారు. అలాగే మహాలక్ష్మి స్కీమ్ కింద మరో 600 బస్సులను అదనంగా నడిపిస్తున్నామన్నారు. అయితే స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీలు ..మిగతా 2లో

## ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం ఉన్న పార్టీ భాజపా: ఎంపీ డీకే అరుణ



కొత్తకోటలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ

కొత్తకోట, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం): ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం ఉన్న పార్టీ అంటే ఒకే ఒక్క భారతీయ జనతా పార్టీ అని మహబూబ్నగర్‌ఎంపీ డీకే అరుణ అన్నారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 11వ వార్డులో బుధవారం భారతీయ జనతా పార్టీ డిజిటల్ సభ్యత నమోదు కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ రెండో తారీఖున నరేంద్ర మోడీ ఢిల్లీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని ప్రతి రాష్ట్రంలో ప్రతి ఊరిలో ప్రతి బూతులో బిజెపి పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ సభ్యత నమోదును చేయించాలనిఅన్నారు. పార్టీ సభ్యత్వానికి పెద్ద ఎత్తున రైతులు, మహిళలు,యువకులు, సభ్యత్వం చేసుకుంటున్నారని, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు మండలాలను అభివృద్ధి ..మిగతా 2లో



## ఆ ఈవీఎంలపై అనుమానాలున్నాయ్

### ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపు సందర్భంగా కొన్ని ఈవీఎంలలో వ్యత్యాసాలను గుర్తించాలని, వాటిపై దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అటువంటి ఈవీఎంలను సీల్ చేసి దర్యాప్తు సమయంలో వాటిని భద్రపరచాలని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో కాంగ్రెస్ ప్రతినిధుల బృందం సమావేశమైంది. హరియాణాలో వివిధ నియోజకవర్గాల్లో వచ్చిన పలు ఫిర్యాదులను ఈసీకి కాంగ్రెస్ నేతలు విన్నవించారు. ముఖ్యంగా కొన్ని ఈవీఎంలు 90శాతం బ్యాటరీతో ఉండగా.. మరికొన్ని 60 నుంచి 70శాతం ఉండటాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో వ్యత్యాసాలున్నాయని అనుమానం వ్యక్తం చేస్తూ.. వీటిపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ బృందం ఫిర్యాదు పత్రాలు అందజేసింది. తాము పేర్కొన్న అంశాలను పరిశీలిస్తామని ఈసీ హామీ ఇచ్చినట్లు హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడ్డా మీడియాతో పేర్కొన్నారు. ఇటువంటి ఫిర్యాదులకు సంబంధించి రానున్న రోజుల్లో మరిన్ని అంశాలను ఈసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈసీ ఉన్నతాధికారులతో సమావేశమైన వారిలో అశోక్ గహ్లోత్, ఏఐసీసీ నేతలు కేసీ వేణుగోపాల్‌బీ జైరాం రమేశ్, అజయ్ మాకెన్, పవన్ ఖేడాతోపాటు పలువురు హరియాణా కాంగ్రెస్ నేతలు ఉన్నారు. సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

### ఏకసభ్య కమిషన్ ఏర్పాటుకు సిఎం ఆదేశం



హైదరాబాద్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉన్నత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నాలుగోసారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్సీ ..మిగతా 2లో

## కాంగ్రెస్‌కి అతివిశ్వాసం మితిమీరింది



### ఢిల్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ: ఆప్

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ ఇచ్చాయి. హస్తం పార్టీ అంచనాలను తలకిందలు చేస్తూ.. బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఈ అనూహ్య ఫలితాలతో ఆ పార్టీలో అంతర్మథనం మొదలైంది. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ వైఖరిపై మిత్రపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తన భాగస్వామ్య పక్షాలను హస్తం పార్టీ పట్టించుకోలేదని మండిపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి అతివిశ్వాసం మితిమీరిందని విమర్శిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ..మిగతా 2లో



## డిసెంబర్ 2028 వరకు...

## ఉచిత బియ్యం పంపిణీ

**ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్**
**అన్నయోజన కింద ఫోర్టిఫైడ్ రైస్**
**లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్**
**హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధి**
**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): పేదల కోసం కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఢల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఇక నుంచి ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని 2028 డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే అప్పటి వరకూ పేదలకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తారు. కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు వీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ ..మిగతా 2లో

# ప్రతి పోలీస్ స్టేషన్‌లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్**

**వార్షిక తనిఖీల్లో భాగంగా ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ ను, డి.ఎస్పి కార్యాలయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంను సందర్శించి తనిఖీ చేసిన డిఐజి ఎల్.ఎస్. చౌహాన్**





గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం) ప్రతి పోలీస్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తామని జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్ తెలిపారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్ కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ ను, డి .ఎస్పి కార్యాలయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం ను జిల్లా ఎస్ పి టి శ్రీనివాస రావు తో కలిసి సందర్శించి ఆయా స్టేషన్ ల రికార్డ్స్ ను, పరిసరాలను , పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అందులో భాగంగా ముందుగా కోదండపూర్ లోని ఆలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం డైజెస్టర్ రికార్డు , ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరి%శీ%చేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని ఆలంపూర్ సి. ఐ రవి బాబు కు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. స్టేషన్ అవరణలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ తో కలిసి మొక్కలను నాటి వాటిని సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాలని సిబ్బందికి సూచించారు . గద్వాల్ లో డి.ఎస్పి కార్యాలయాన్ని సందర్శించి డి.ఎస్పి కార్యాలయ రికార్డ్స్ అయిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, తదితర అంశాలను డి. ఎస్పి సత్యనారాయణ ని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం లో నిర్వహించే క్రైమ్ రిజిస్టర్, గ్రేవ్ కేస్ రిజిస్టర్ ,ఓ. ఈ రిజిస్టర్, మైనర్ పి. ఆర్ రిజిస్టర్, ఇన్స్పెక్షన్స్, విసిట్స్ రిజిస్టర్, %ఖీూ% రిపోర్ట్ రిజిస్టర్, టప్పల్ డెలివరీ రిజిస్టర్, సుపిరియర్ ఆఫీసర్స్ విసిట్స్ రిజిస్టర్ తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. అలాగే షీ టీం పర్ఫామెన్స్ రిజిస్టర్ లను పరిశీలించి రికార్డు ల మెంటేనేన్స్ నిర్వహణ ను పరిశీలించారు.అన్ని పోలీస్ పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయ%శీ% లో 5%వా% అమలు తీరును, ఫంక్షనల్ వర్టికల్ నిర్వహణను పర్యవేక్షించాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన కేసుల పై తరచు ఎస్సై లు, సి ఐ లతో రివ్యూ సమావేశాలు నిర్వహించి పర్యవేక్షించాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేసేందుకు పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వాలని డి. ఎస్పీ గారికి తెలిపారు. జిల్లా లో తరచుగా పోలీస్ స్టేషన్ లను, సర్కిల్ కార్యాలయాలను విసిట్ చేసి పర్యవేక్షించాలని అన్నారు. అలగే గద్వాల్ సర్కిల్ కార్యాలయ రికార్డ్స్, గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్, ఐజ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయల సిబ్బంది, పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ లో 5%వా% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ అధికారులకు రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ , పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి ,గుట్కా గుడుంబా సరఫరా పై, గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలని అన్నారు. %జజుచీూ% అప్లికేషన్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, కమ్యూనిటీ పోలిసింగ్ మరియు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

**జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీలు**

జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీ కి వచ్చిన గౌరవ డి. ఐ. జి గారు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో వివిధ విభాగాలు అయిన %బాదీ, ఐజ=దీ% రికార్డులను, %బా%- సెక్షన్, %దీ%- సెక్షన్ విభాగాల రికార్డులను, హెడ్ క్వార్టర్స్ కు సంభందించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరీ రికార్డ్స్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ (ఆయుధాల) రికార్డ్స్ లను, %మీ% సెక్షన్ రికార్డ్స్, హెూం గార్డ్స్ రిజిస్టర్ లను మరియు డాగ్ స్క్వాడ్ రికార్డులను , రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో విభాగాల సిబ్బంది పని తీరును ఎస్ పి శ్రీనివాసరావు డిఐజి కి వివరించారు. కార్యాలయ సిబ్బంది తో మాట్లాడుతు పోలీస్ సిబ్బంది సర్వీస్ కు సంబందించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాల పై ఎప్పటికపుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా లో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ శ్రీనివాసరావు తీసుకుంటున్న చర్యలపై డిఐజి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ పి కె.సత్యనారాయణ , జిల్లా పోలీస్ కార్యాలయ ఏఓ సతీశ్ కుమార్, సాయుధ దళ డిఎస్ పి శ్రీ నరేందర్ రావు,ఆలంపూర్ , గద్వాల్ , శాంతి నగర్ సీఐ లు రవి బాబు, నాగేశ్వర రెడ్డీ, టాటా బాబు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు సిసి హరి ప్రసాద్,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయాన్ని గౌరవించండి

**పాదయాత్రకు అడ్డంకులు ఎందుకు.. నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామిక చర్య.**

**అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ శ్రేణులను వెంటనే విడుదల చేయాలి.**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్**



కొడంగల్, అక్టోబరు9(ప్రభాత ఉదయం): కొడం గల్ నియోజకవర్గములో ఫార్మా కంపెనీల పేరుతో రైతుల భూములను లాక్కోవటాన్ని నిరసిస్తూ శాంతియుతంగా పాదయాత్ర చేసి నిరసన తెలపాలని సిద్ధం అయినా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టును మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, ఇనుప కంచెలు తొలిగింఛామని, ధర్నా చౌక్ తెరిచామని ఒక వైపు చెబుతూ,మరోవైపు ప్రజాస్వామ్య యుతంగా, శాంతియుతంగా పాదయాత్ర చేపడితే ఎందుకు అడ్డుకుంటుందని ప్రశ్నించారు. ఇలాంటి నిర్బంధాలు గతంలో ఎన్నడూ చూడలేదని,గ్రామం నుండి మొదలు కొని నగరం వరకు వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను అరెస్ట్ చేయటం జరిగిందని వారందరినీ వెంటనే విడుదల చేయాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తో పాటు,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని,ఫార్మా సిటీ కోసం ఇప్పటికే సిద్దంగా ఉన్న భూములను వదిలిపెట్టి కొడంగల్ పరిధిలోని 5 గ్రామాల్లోని 3 వేల ఎకరాల భూమి సేకరించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని,వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

మొదటి పేజీ తరువాయి...

అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బ్జడెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొఅవి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక పక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక పక్రియ పూర్తి చేశాం అని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2028 వరకు ఉచిత బియ్యం పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

వేడుకల్లో ప్రధాని నరేంద్ర దేశ ప్రజలందరికీ పౌష్టికాహార హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం, ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనతో పాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది.

# గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి...

తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ తప్ప మిగిలిన పేపర్లను అభ్యర్థులు ఎంచుకున్న భాషల్లో రాయాలి. గ్రూప్-1 మెయిన్స్ లో మొత్తం 06 పేపర్లు ఉంటాయి. వీటిని అభ్యర్థి ముందుగా ఎంచుకున్న మాధ్యమంలోనే రాయాల్సి ఉంటుంది. పేపర్‌లో కొంత భాగాన్ని ఇతర భాషలో రాయడానికి అభ్యర్థికి అనుమతి లేదు.

# కాంగ్రెస్‌కి అతివిశ్వాసం మితిమీరింది

మొదటి పేజీ తరువాయి...

ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రియాంకా కక్కర్ మాట్లాడుతూ.. తన భాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని మండిపడ్డారు. వారికి అతివిశ్వాసం మితిమీరిపోయిందని, ఆ కారణంగానే ఓటమి చవిచూడాల్సి వచ్చిందన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎక్కువ సీట్లు ఇచ్చినప్పటికీ హర్యానాలో ఆప్, సమాజ్ వాదీ పార్టీకి కాంగ్రెస్ తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలిపారు. అతివిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్, అహంకార బీజేపీపై పోటీ చేసే సామర్థ్యం తమ పార్టీకి ఉందని ప్రియాంకా కక్కర్ అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై 60 రోజుల్లో వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# దసరా బస్సుల్లో ప్రత్యేక చార్జీలు

మొదటి పేజీ తరువాయి...

ఉంటాయని సజ్జనార్ స్పష్టం చేశారు. రిటర్న్ జర్నీలో ఖాళీగా బస్సులు రావాల్సి ఉంటుందని.. అందుకే కొంత ఛార్జీలు పెంచడం జరిగిందని సజ్జనార్ వివరించారు.ఇప్పటికే కొన్ని బస్సులు నడుస్తున్నాయని.. గురువారం నుంచి మొత్తం బస్సులను నడిపిస్తామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ఈ స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అయితే, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఫ్రీ జర్నీ చేసే మహిళలు తప్పకుండా తమ ఆధార్ కార్డు చూపించాలని స్పష్టం చేశారు. కార్డు చూపించకుండా ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. దసరా సందర్భంగా నగరంలోని ప్రజలు తమ తమ సొంతూళ్లకు పయనం అవుతున్నారు. ఇప్పటికే స్కూళ్లు, కాలేజీలకు హాలిడేస్ ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో హైదరాబాద్‌లో హాస్టళ్లలో ఉండి చదువుకునే కాలేజీ విద్యార్థులంతా ఊరు బాట పట్టారు.



సరస్వతీ దేవిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ

# ప్రపంచంలోనే అతిపెద్ద సభ్యత్వం ఉన్న పార్టీ భాజపా: ఎంపీ డీకే అరుణ

మొదటి పేజీ తరువాయి...

చేశారని చెప్పారు. బిజెపి పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పార్టీ నాయకులకు మీ అందరి సహకారం ఉండాలని చెప్పారు. తెలంగాణలో కాషాయం జెండా ఎగరాలంటే క్షేత్రస్థాయిలో మనం ప్రజలను మరింత బలోపేతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజ వర్ధన్ రెడ్డి, కొమ్ము భరత్ భూషణ్, నారాయణమ్మ వెంకట్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరేందర్ గౌడ్, దాబా శీను,రాఘవేంద్ర,కొమ్ము సురేష్, రాజారాం, నవీన్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



నానల్ నగర్ చౌరస్తాలో గల విద్యుత్ కార్యాలయంలో జరిగిన దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎస్ ఈ చంద్రశేఖర్, శ్రీదేవి దంపతులు

# విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా దుర్గామాత పూజలు

**పూజల్లో పాల్గొన్న ఎస్ ఇ దంపతులు చంద్రశేఖర్, శ్రీదేవి**

మెహిదీపట్నం, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం) విద్యుత్ సైబర్ సిటీ సర్కిల్ కార్యాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన దుర్గామాత పూజలలో సర్కిల్ సూపరెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆయన సతీమణి శ్రీదేవి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ... దుర్గామాత ఆశీస్సులతో సంస్థలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ఉద్యోగి, క్షేత్రస్థాయి సిబ్బంది సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. సంస్థలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు సిబ్బంది సమిష్టిగా కలిసి పనిచేసే వినియోగదారులకు నిరంతర సేవలు అందిస్తూ సంస్థ ఆదాయానికి తోడ్పాటునందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డి ఈ (టెక్నికల్) దామోదర్ రావు, అకౌంట్స్ ఆఫీసర్, మురళి గౌడ్, ఉద్యోగ సంఘం నేత భాస్కర్ రెడ్డి, మహిళ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



శంషాబాద్,అక్టోబర్ 9( ప్రభాత ఉదయం) కవ్వగూడ గ్రామానికి చెందిన రోడ్డ యాదయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరి అయిన 60. 000 రూపాయల చెక్కు ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు. కవ్వ గూడ మాజీ సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రకాష్ గౌడ్ బుధవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం శ్రీరామ రక్షల మారిందని అన్నారు. ఈ పథకం ద్వారా నిరుపేద వారికి ఎంతో మేలుకోమని అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చర్య తీసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు.



# సరోజినీ దేవి మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

శంషాబాద్, అక్టోబర్ 9( ప్రభాత ఉదయం): శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని సరోజినీ దేవి మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరోజినీ దేవి మహిళా మండలి అధ్యక్షురాలు సునంద. స్నేహ మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు దీపా మల్లేష్. ధర్మగిరి దేవాలయ ట్రస్టు బోర్డు సభ్యురాలు స్వాతి దత్తు ఆధ్వర్యంలో బుధవారం దసరా వేడుకలకు సందర్భంగాదేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకుని బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుశ్రీ. అఫ్జల్ బి. గాయత్రి.. అనుపమ. శోభ.విజయ. అనూష తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ: ఎస్ ఇ శ్రీరామ్ మోహన్**



రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయం లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎస్ ఇ శ్రీరామ్ మోహన్




బతుకమ్మ ఆట ఆడుతున్న మహిళా అధికారులు ,ఉద్యోగులు



బతుకమ్మలకు నమస్కరిస్తున్న ఎస్ ఇ శ్రీరామ్ మోహన్

మెహిదీపట్నం, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం) తెలంగాణ ఆడపడుచులు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా బతుకమ్మ పండుగని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ సూపర్నెంట్ ఇంజనీర్ డి శ్రీరామ్ మోహన్ అన్నారు, బుధవారం మెహిదీపట్నం లోని నానల్ నగర్ చౌరస్తాలో గల రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సంప్రదాయ బద్ధంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో ఎస్ ఇ. డి శ్రీరామ్ మోహన్, ఎస్ ఏ ఓ వీరస్వామి, డి ఈ (టెక్నికల్) రామచంద్రయ్య, కందుకూరు డివిజన్ డి ఈ పి రాజారాంరెడ్డి, మహిళా ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.



కాటేదాన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొలువుదీరిన శ్రీ సరస్వతీ దేవి



బుద్వేల్ కట్ట మైసమ్మ దేవాలయంలో కొలువుదీరిన శ్రీ సరస్వతీ దేవి అమ్మవారు



రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరి హరి క్షేత్రం) లో కొలువు దీరిన శ్రీ సరస్వతీ దేవి అమ్మ వారు




మైలార్‌దేవ్‌పల్లి సాయి కాలనీలోని దుర్గాభవానీ అమ్మ వారి దేవాలయం లో సరస్వతీ దేవి అమ్మ వారి అలంకరణలో భక్తులకు దర్శమిస్తున్న అమ్మ వారు



# శ్రీ సరస్వతీ దేవి అమ్మ వారిగా

బుద్వేల్, అక్టోబరు 9 (ప్రభాత ఉదయం): శ్రీ దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ సరస్వతీ దేవి అమ్మవారి అలంకరణలో దుర్గామాత భక్తులకు దర్శనమి చ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాల్లో, మండపాలలో సరస్వతి దేవి అమ్మ వారిని దర్శించుకున్నారు.

రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ప్రతిష్టించిన దుర్గా మాత అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



శాసనమండలి చీఫ్ విప్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## శాసన మండలి చీఫ్ విప్‌గా
# డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
### బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్ రెడ్డి

రాజేంద్రనగర్,అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం) రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ గా పట్నం మహేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ హాజరై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్ర చట్టసభల్లో సుదీర్ఘ అనుభవమున్న మహేందర్ రెడ్డికి మండలి చీఫ్ విప్ రావడం సంతోషకరం అన్నారు.మండలిలో శాసన తయారీ ప్రక్రియ,చర్చ లాంటి అంశాల్లో తోటి సభ్యులకు చేదోడువాదుడుగా పట్నం ఉంటారన్నారు.ఆయనతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు మరింత సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...మండలి చీఫ్ విప్ గా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.మండలిలో సీనియర్ సభ్యుడిగా సభ్యులందరికీ చేదోడు వాదోడుగా ఉంటానన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అందరితో కలిసి చట్టసభల ద్వారా ప్రజలకు అందుబాటులో వచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.స్పీకర్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని, అందరికీ అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు టి.ప్రకాష్ గౌడ్ రామ్మోహన్ రెడ్డి,ఈర్లపల్లి శంకర్,మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు కోదండరాం,బల్మూరి వెంకట్,ఎగ్గె మల్లేష్, భాను ప్రకాష్,ప్రభాకర్,మాజీ ఎంపీలు మధుయాష్కి గౌడ్,గడ్డం రంజిత్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం కృషి
### రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ప్రియాంక ఆలే

రాజేంద్రనగర్,అక్టోబర్09(ప్రభాత ఉదయం)రాష్ట్రంలో మత్స్య సంపదను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ ప్రియాంక ఆలే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విస్తృతం కాబోతున్న మిశ్రమ చేపల పెంపక కార్యక్రమం నిర్వహించారు.ఐసిఎం భారత ప్రభుత్వం హైదరాబాద్ వారి ఆవరణలో మిశ్రమ చేపల పెంపకం కార్యక్రమంపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మత్స్య సంపద పెంపులో భాగంగా మిశ్రమ చేపలను పెంపొందించుకోవడానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో మిశ్రమ చేపల పెంపకం కార్యక్రమాన్ని విస్తృత పరచినట్లు దీనివల్ల మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావడం జరుగుతుందని అన్నారు.వీటికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను జిల్లా స్థాయిలోనూ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఇటువంటి శిక్షణా కార్యక్రమాల్ని ఏర్పాటు చేసిన ఐసిఎం డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ ను ప్రత్యేకంగా మత్స్యశాఖ కమిషనర్ అభినందించినారు.రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ ముగింపు సమావేశానికి డాక్టర్ గణేషన్ డైరెక్టర్ అధ్యక్షత వహించినారు.ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎస్సీ,ఎస్టీ ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీస్ సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నట్లు,అదేవిధంగా ఈ మూడు రోజుల కార్యక్రమంలో మిశ్రమ చేపల పెంపకంలో ఉండే మెలకువలు చెరువుల నిర్వహణ చేపల ఆహారం ఆరోగ్యం గురించి వివరించినట్లు,ఈ శిక్షణ కార్యక్రమాలను నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు వారి యొక్క సహకారంతో వారికి సౌజన్య ఆర్థిక సౌజన్యంతో నిర్వహించడం జరిగిందని ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.



బతుకమ్మలకు పూజలు చేస్తున్న న్యాయమూర్తి

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవి
### జిల్లా న్యాయమూర్తి ఆంజనేయులు
### రాజేంద్రనగర్ ఉప్పరపల్లి కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న జిల్లా న్యాయమూర్తి ఆంజనేయులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలతో పల్లెలు, పట్టణాలన్నీ వర్ణరంజితమయ్యాయి.బతుకమ్మ వేడుకల్లో భాగంగా రాజేంద్రనగర్ ఉప్పరపల్లి కోర్టు ఆవరణలో న్యాయవాదులు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బతుకమ్మలను పేర్చి ప్రతి ఒక్కరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ ఆడీ పాడి సంబరాలను జరుపుకున్నారు.ఈ వేడుకల్లో జిల్లా న్యాయమూర్తి ఆంజనేయులు,11వ మెట్రోపాలిటన్ న్యాయమూర్తిరాలు నీలెమ్మ,12వ కోర్టు న్యాయమూర్తి,కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎల్.శ్రీధర్ రెడ్డి.వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం.జాయినర్ సెక్రటరీ తులసీరామ్, కృష్ణయాదవ్, పాష,ఖలీల్, సిద్దయ్య,ప్రోరెన్స్,అయ్యప్పరెడ్డి,శ్రీనివాస్ నాయుడు,సిద్దేశ్వర్, సుధాకర్ రెడ్డి,రామ్ లక్ష్మారెడ్డి, బి.ఎన్.చారి, జ్ఞానేశ్వర్ చారి,ప్రవీణ్ కుమార్,హరిప్రసాద్ రెడ్డి,శశాంత్ రెడ్డి, విజయ్ కుమార్,నరసింహారెడ్డి,నాయుడు,ఫ్లవర్, సునీత,బండయ్య,రంగారెడ్డి,రవీందర్,మంజుల, మౌనిక,విజయ,కోర్టు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు తెలంగాణ రాష్ట్ర పశు వైద్య విశ్వవిద్యాలయంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న అధికారులు

# పశు వైద్య విశ్వవిద్యాలయంలో బతుకమ్మ సంబరాలు

బుద్వేల్, అక్టోబరు 9 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం ఆవరణలో బుధవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విశ్వవిద్యాలయానికి చెందిన మహిళ ఉద్యోగులు, అధికారులు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వర్సిటీ ఉన్నతాధికాదులు డాక్టర్ ఎం జ్ఞాన ప్రకాష్, డాక్టర్ టీ. రఘునందన్, డాక్టర్ ఎం. ఉదయ్ కుమార్ , డాక్టర్ మాధురి , డాక్టర్ నళిని, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ షర్ఫుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఆర్.సుదర్శన్, టి నరసింహ, సి మధుసూదన్, జి అంజి, ఎస్ రాజు. తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ దేవాలయంలో గోశాల ప్రారంభం



బుద్వేల్, అక్టోబరు9(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో స్థానిక సనాతన సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం గోశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గోవును పూజిస్తే 33 కోట్ల దేవతలని పూజించినట్లే అన్నారు. క్రిములు లేకుండా చేయటంలో, అనేక నేత్ర, హృదయ రోగాలను పారద్రోలే శక్తి గోమయంలో ఉందని వైద్యశాస్త్రంలో ఉందన్నారు. ఆవు ను ముట్టుకున్నంతనే ఆయుష్షు వృద్ధి చెందుతుందన్నారు.



శివానగర్ పెద్ద తాళ్ల కుంట ను పరిశీలిస్తున్న ప్రణవ భక్త సమాజం. సభ్యులు

# నేడు ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు
### పెద్ద తాళ్లకుంటను పరిశీలించిన కమిటీ సభ్యులు

బుద్వేల్, అక్టోబరు9(ప్రభాత ఉదయం): హైదర్‌గూడ ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో గురువారం జరగబోయే బతుకమ్మ నిమజ్జనం గురించి పెద్ద తాళ్లకుంటలో సంఘం ప్రతినిధులు ఏర్పాట్లను పరిశీలించారు. ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నర్సింహా గారు, కమిటీ సభ్యులు. హైదర్ గూడ మరియు ఉప్పరపల్లి , శివానగర్ కృష్ణానగర్ కేశవ నగర్ రాధాకృష్ణ నగర్, కాంతరెడ్డి నగర్ కాలనీవాసులు ఇంకా చుట్టు ప్రక్కల చాలా కాలనీవాసులు ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో ఆటపాటలతో ఆడుకుంటూ బతుకమ్మలతో విచ్చేస్తారని, పెద్ద తాళ్ల కుంట లో పెరిగిన గుర్రపు డెక్క ఆకును పూర్తిగా తొలగించాలన్నారు. తాత్కాలిక బేబీ పాండ్ ను ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు కు తెలియజేసారు. రాత్రిపూట చీకటి ఉంటుంది కాబట్టి భక్తులకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, శ్రీ ప్రణవభక్త సమాజము ముఖ్య సలహాదారు నారగూడెం మల్లారెడ్డి, సాబాద విజయ్ కుమార్, కాకులారం కృష్ణ, ఎల్. వెంకటేష్, ఎం ఉపేందర్ రెడ్డి, ఎం.శ్యాంసుందర్ రెడ్డి, ఎం రామ్ రెడ్డి, గొల్ల అనిల్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బాలు, మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల ముందుకు తీసుకెళ్లండి
### రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గణతే
### ప్రజలకు పార్టీ మరింత చేరువ కావాలి

రాజేంద్రనగర్, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం) కేంద్ర ప్రభుత్వ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరిస్తూ మరింత చేరువ కావాలని రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గణతే పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ ఎర్రబోడ లో నిర్వహించిన సభ్యత్వ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గణతే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా... సంజయ్ మాట్లాడుతూ ...బిజెపిలో సభ్యత్వం అనగానే ప్రజల్లో ఉత్సాహంతో వచ్చి సభ్యత్వం చేసుకుంటున్నారు. పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతి బూతులో 200 సభ్యత్వం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొమరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సుల్గ్ వెంకటేష్ ,డివిజన్ ప్రెసిడెంట్ మల్లేశ్ చారి, ఎల్ వెంకటేష్ ,హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం మహిళా ఉద్యోగులు

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బతుకమ్మ వేడుకలు

బుద్వేల్, అక్టోబరు9(ప్రభాత ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం వద్ద బతుకమ్మ సంబరాలు బుధవారం ఘనంగా జరిగాయి. పరిపాలన భవనం ఆవరణలో తొలుత విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురామి రెడ్డి గౌరమ్మకి పూజలు చేశారు. బతుకమ్మ మన సంస్కృతికి ప్రతీక అని ఆయనన్నారు. తర్వాత మహిళ అధికారులు, ఉద్యోగులు ఆడుతూ పాడుతూ బతుకమ్మ సంబరాలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# గిరిజన భూములు గిరిజనులకు దక్కేవరకు పోరాడుతాం

**సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం, కొండకల్ తండ గిరిజన భూములు భూస్వాములు దౌర్జన్యంగా అక్రమంగా లాక్కోవడంతో భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో పర్యటించారు. కొండకల్ తండ గిరిజనులకు సంబంధించిన భూములు, ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ ...కొండకల్ తండాలో 70 మంది రైతులపై 8 కేసులు బనాయించి వారి భూములు లాక్కోవడానికి భూస్వాములైన విక్రం రెడ్డి వారి సహచరులు ఇబ్బందులు పెడుతూ గిరిజన భూములు లాక్కున్నారు.... వివిధ సర్వే నెంబర్లలో మొత్తం 300 ఎకరాల భూమి గిరిజన భూములతో పాటు, దేవదాయ భూములు,చెరువు భూములు, అసైన్డ్ భూములు, బిల్డాకల్ భూములు, లావణ్య పట్టా మరియు ఇతర భూములు కబ్జా చేసుకుని యదేచ్ఛగా అపర్ణ కన్స్ట్రక్షన్ కంపెనీకి మరియు జీవీకే కంపెనీకి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని కోట్ల రూపాయలు దండుకునేందుకు భూస్వాములు పూనుకున్నారని ఇటువంటి చర్యను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని గిరిజన భూములు గిరిజనులకు దక్కేవరకు ప్రభుత్వ భూములు ప్రభుత్వానికి చెందే వరకు పోరాడుతామని తండా ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురి కావద్దని పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించిన భూములు మరియు ప్రభుత్వ భూములు అక్రమాలకు పాల్పడ్డ అపర్ణ కంపనీ GVK కంపనీ పై చర్యలు తీసుకొని గిరిజన తండా వాసులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సిపిఐ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం నాయకులు రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగినా భారత కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.

లిగిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ మాట్లడుతూ... గిరిజన భూములు గిరిజనులకు అప్పజెప్పాలని లేకపోతే కబ్జాదారుల అంతు తెలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ నేతలు సుధీర్, సత్యం, జనార్దనరెడ్డి,వ్యకాస జిల్లా అధ్యక్షులు అంజయ్య, శివ, మహిళా సంఘం మంజుల లలిత చేవెళ్ల నియోజక వర్గ సిపిఐ నేతలు పాల్గొన్నారు.



## కొత్తకోట భవాని శంకర దేవాలయంలో చండీహోమం

కొత్తకోట, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం)శ్రీదేవీ శరన్నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ భవాని శంకర దేవాలయం, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాలలో అమ్మవారిని శ్రీ సరస్వతీ మాతగా అలంకరించి పూజలు నిర్వహించారు.గత వారం రోజులుగా వివిధ రూపాలలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పట్టణంలోని రెండు ఆలయాలలోకూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక అంబాభవాని ఆలయంలో నవరాత్రుల సందర్భంగా బుధవారం చండీహోమం నిర్వహించిన.అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరూ బతుకమ్మ, దసరా ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



కూకట్‌పల్లి,అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం) ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా శివమ్మా కాలనీ రామాలయం దగ్గర, అంబిర్ చెరువు కట్టమీద అంగరంగ వైభవంగా నిర్వహించే బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఈసారి కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలిపారు. కావున మహిళా సోదరీమణులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు అందరూ పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి, బతుకమ్మ పండుగ జరుపుకోవాలని హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

## సాయిబాబా మందిరంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన సాధు ప్రతాప్ రెడ్డి



కూకట్‌పల్లి, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దేవి శరన్నవరాత్రి సందర్భంగా బాలాజీ నగర్ శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం అలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి శ్రీ దేవి శరన్నవరాత్రి సందర్భంగా 7వ రోజు సరస్వతి అమ్మ వారి పూజలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, భక్తులు పాల్గొన్నారు.





## శ్రీ శృంగేరి శంకరమఠంలో సరస్వతీ దేవి అలంకారంలో ప్రత్యేక పూజలు

శంషాబాద్,అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం) శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఉట్ పల్లిలో ఉన్న శ్రీ శృంగేరి శంకరమఠములు దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. విజయదశమి పర్వదినం సందర్భంగా మన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో శాస్త్రక్తంగా నిర్వహిస్తున్నారు. శుభరాత్రి వేడుకల సందర్భంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారికి వివిధ రూపాలలో అలంకరిస్తున్నారు. మరోవైపు పరమేశ్వర స్వామి ని కూడా కర్నూలు పండుగ అలంకరించి పొందిన నిర్వహిస్తున్నారు. మనం పరమశివుడితో పాటు శారదా దేవికి ప్రత్యేకంగా లేద పండితులు పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులుభారీ సంఖ్యలో పాల్గొన్న స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుంటున్నారు.



## కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్**

కూకట్‌పల్లి, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సుమిత్ర నగర్ లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సరస్వతీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారి పూజలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అష్టైశ్వర్యాలు ప్రసాదించే అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, ఏకాంత గౌడ్, కల్పన, ఏకాంత్ గౌడ్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు దుర్గ రాణి తదితరులు పాల్గొన్నారు.



## యాంత్రిక జీవనానికి అలవాటైన ప్రజలు ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవనం పొందుతారు

**డాక్టర్ శ్రీరంగం సత్యం**

**ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం) దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మరియు అల్లాపూర్ డివిజన్, గణేష్ నగర్ కాలనీ లో పన్నాల రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీ నవ దుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ మాత మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే దుర్గామాత అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని, ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలందరికీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, తూము కొండల్, అరుణ్ గౌడ్, బాల, గోవింద్, కృష్ణ, మోహిత్ మరియు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**అధికారులతో సమావేశమైన అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

## జిల్లాలో బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ**

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9(ప్రభాత ఉదయం) జిల్లాలో బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ పండుగను గద్వాల్ తేరుమైదాన్ లో రేపు సాయంత్రం నిర్వహించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు కూడ పాల్గొననున్నారని తెలిపారు. మహిళా అధికారులు కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమవుతూ, బతుకమ్మను తేరుమైదాన్ వరకు ఆటపాటలతో తీసుకురావడం జరుగుతుందన్నారు. పండుగ నిర్వహణ స్థలంలో అవసరమైన పారిశుద్ధ్య పనులను చేపట్టి లైటింగ్, త్రాగునీరు, సౌండ్ సిస్టమ్ వంటి ఏర్పాట్లు చేయాలనీ మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారు. బతుకమ్మ నిమర్జన పాయింట్ అయిన లింగంబాయ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మలు తయారీ కోసం పువ్వులను సమకూర్చాలని ఉద్యానవన శాఖ అధికారులకు ఆదేశించారు. బతుకమ్మను అందంగా తయారు చేసి, అత్యుత్తమంగా ప్రదర్శించిన వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఆట పాటలు, డప్పు వంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా పౌర సంబంధాల అధికారికి ఆదేశించారు. బతుకమ్మ పండుగ మహిళలకు ఒక ప్రత్యేక ఉత్సవం కావడంతో అన్ని శాఖల మహిళా సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి సిబ్బంది అందరూ ఈ ఉత్సవంలో భాగస్వాములు కావాలని అన్నారు. జిల్లా ప్రజలందరూ బతుకమ్మ పండుగలో భాగస్వాములు కావాలని, ఈ వేడుకను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ రామచందర్, జడ్పిసిఈఓ కాంతమ్మ, ఎవో వీరభద్రప్ప, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, మున్సిపల్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవటానికి వెళ్తున్న అభ్యర్థుల బస్సును జండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ సంతోష్


## నియామక పత్రాలు అందుకోవడానికి బయలు దేరిన డిఎస్సీ అభ్యర్థులు

**బస్సుకు జండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ సంతోష్**

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9(ప్రధాత ఉదయం)జిల్లాలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. బుధవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... డీఎస్సీ ద్వారా ఎంపికైన 172 ఉపాధ్యాయ అభ్యర్థులలో 141 మంది అభ్యర్థులు ఈరోజు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తారని తెలిపారు. జిల్లా ఐ.డి.ఓ.సి నుండి ఉదయం నాలుగు ప్రత్యేక బస్సుల్లో అందరినీ హైదరాబాద్ కి తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రయాణ సమయంలో అభ్యర్థులకు భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నరసింగ రావు , ఈ.డి ఎస్.సి రమేష్ బాబు, యం.ఈ.ఓలు సురేష్, హంపయ్య, శాంతి రాజ్, రామకృష్ణ ,నరేష్ ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల్లో భాగంగా చిన్నారులకు నోటు బుక్స్, పెన్నులు అందజేత

**కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



కూకట్‌పల్లి, అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ చైర్మన్ చెఅకు కుమారస్వామి, చంద్రశేఖర్ గుప్తా, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలలో బాలలతో జరుగుతున్న సరస్వతి పూజ కార్యక్రమలో పాల్గొని బాల, బాలికలకు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, అంజి, సూర్య, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్‌పల్లి,అక్టోబర్ 9 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన సరస్వతి దేవి పూజా కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని వీ9 వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ ను అందజేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.